# ఆనందో బ్రహ్మ



**- సాయి బ్రహ్మానందం గొర్తి**

## అవసరం లేదు...

ఒకసారి ఢిల్లీ నగరంలో సముద్ర జలప్రాణుల ప్రదర్శన జరుగుతోంది. అందులో రకరకాల జల ప్రాణులు, అరుదైన చేపల్ని రొయ్యల్నీ, తాబేళ్ళనీ దేశం నలుమూలల నుండి అనేకమంది ప్రదర్శనకి తెచ్చారు. ఒకాయన మాత్రం ఓ పది సీసాల్లో రకరకాల పీతల్ని ప్రదర్శించాడు. అ పీతలు ఎగిరిపోకుండా ప్రతీ సీసాకీ మూత పెట్టి ఉంచాడు. కానీ ఒక్కటి మాత్రం మూత లేకుండా ఉంది. ఇది చూసి ఒక సందర్శకుడు అయన్ని అడిగాడు. అదేమిటి అన్ని సీసాలకీ మూత పెట్టి ఈ సీసాకి మాత్రం మూత పెట్టలేదెందుకని అడిగాడు. దానికాయన సమాధానంగా - "ఈ మూత పెట్టిన సీసాలో పీతలు కొన్ని తమిళనాడు నుంచి, కొన్ని కేరళనుండి, ఇలా ప్రతీ రాష్ట్రం నుండి తెప్పించాం. ఈ పీతలు ఎగరి పోకుండా మూతలు పెట్టాం. ఆ మూతలేని సీసాలో పీతలు అంధ్రా నుండి వచ్చిన తెలుగు

పీతలు. వాటికి మూత అవసరం లేదు. ఎందుకంటే ఒకటి పైకెగిరితే రెండో పీత వెనక్కి లాగుతుంది." అని నవ్వుతూ చెప్పాడు.

## అప్పు  తచ్చులు

కొన్ని పత్రికల్లో అచ్చు తప్పులు చూస్తూ ఉంటాం. కొన్ని చూస్తే అసలు అర్థం పోయి మరీ విపరీత అర్థాలు కనిపిస్తాయి. కొన్ని హాస్యం పుట్టిస్తాయి. మచ్చుకకు కొన్ని.

".రామారావు గారి **చేతబడి ప్రారంభించ బడింది.** ". కానీ అసలు రాయదల్చుకున్నది, "**.రామారావు గారి చేత బడి ప్రారంభించ బడింది**" అని. .

చేత కీ బడికీ మధ్య ఖాళీ కంపోజరుగారు తినేసారు..

అలాగే "**ఎయిడ్స్ సుబ్బారావు గారి అవేదన**" అని వచ్చింది.

కానీ అసలు వార్త - "**ఎయిడ్స్ పై సుబ్బారావు గారి అవేదన**" .

ఇది కూడా కంపోజర్ గారి చేతి చలవే!

## పెళ్ళాం  కావాలి !

ఒక అతి తెలివి గుడుగ్గాయి పెళ్ళి చేసుకుందామని పేపర్లో పెళ్ళి ప్రకటన ఇవ్వాలనుకున్నాడు. అందరూ వధువు కావాలి అంటూ ప్రకటనలు ఇవ్వడం చూసి విసిగి కాస్త వెరైటీ గా ఉంటుందని "**పెళ్ళాం కావాలి**" అని ప్రకటన ఇచ్చాడు. అంతే మర్నాడు వేలకొద్దీ ఉత్తరాలు వచ్చి పడ్డాయి. అన్నిటి సారాంశం ఒకటే "ఆలస్యం చేయకుండా వచ్చి మా ఆవిడని తీసుకెళ్ళవచ్చు!" అని.

## అదీ  విషయం

హైద్రాబాదు నగరం నడిబొడ్డున పెద్ద ఏక్సిడెంట్ జరిగింది. ట్రాఫిక్ స్థంభించిపోయింది. అసలేంజరిగిందో, ఎంతమంది చనిపోయారో చూద్దామని చాలా మంది జనం మూగారు. ఈ వార్త అందరికంటే ముందుగా ప్రసారం చేయాలని ఓ టీవీ జర్నలిస్టు ఉత్సాహ పడ్డాడు. జనాన్ని తోసుకుంటూ వెళ్ళలేకపోయాడు. చివరికి ఓ అయిడియా వేసి " తప్పుకోండి తప్పుకోండి నేను చని పోయిన వాళ్ళ అబ్బాయినంటూ" దొంగ ఏడుపు నటించాడు. జనం మెల్లగా తప్పుకొని దారిచ్చారు. తీరా చూస్తే కారుకింది ఓ గాడిద చచ్చి పడి ఉంది.

## సం  గీతం

వనజకి సంగీతం పిచ్చి. ప్రతీరోజూ హార్మనీ పెట్టెముందు కూర్చొని సాధన చేసేది. ఓ రోజు హార్మనీ పెట్టెలు రిపేరు చేసే అతను వనజ గారింటి తలుపు కొట్టాడు, "మీ హార్మనీ పెట్టు బాగు చేయడానికి పిలిపించారు కదా! వచ్చాను!" అని.

"నేను హార్మనీ పెట్టె రిపేరుకని ఎవర్నీ పిలవలేదే, మా ఆయన కానీ పంపించారా? "

"పంపింది మీ ఆయన కాదు, మీ పక్కింటి వాళ్ళు!" ఠక్కున జవాబొచ్చింది.

## పెళ్ళంటే –

స్నేహితులతో రెస్టారెంట్ కి వెళ్ళి విందుచేయడంలాంటిది. మనకు కావల్సింది అర్డరు ఇచ్చినా పక్కవాడి ప్లేటు చూసాక అది అర్డరిస్తే బాగుండేది కదా అని అనిపిస్తుంది.

ఇచ్చి పుచ్చుకోవడం లాంటిది. భర్త ఇస్తాడు. భార్య పుచ్చుకుంటుంది.

## గడసరి  బుడుగు

ఓ బుడుగు వాళ్ళ అమ్మమ్మకి ఇలా ఉత్తరం రాసాడు. "అమ్మమ్మా! క్రితం నెల నీ పుట్టిన రోజుకి కనీసం గ్రీటింగ్సు కూడా పంపలేకపోయినందుకు సారీ! నేను సిగ్గు పడేలా చేయాలంటే వచ్చే వారం నా పుట్టిన రోజుకీ నువ్వు నే చేసినట్లుగానే చెయ్యి! - ఇట్లు నీ మనవడు బుడుగు

## డోసు ఎక్కువయితే సైడ్ ఎఫెక్ట్సు వొస్తాయి. కాబట్టి...



వచ్చేసెను రండి.